

19న సబ్బవరం సెక్షన్-1, సెక్షన్-2 పరిధిలో విద్యుత్ అంతరాయం

విశాలాంధ్ర-సబ్బవరం : మండలంలోని సబ్బవరం-01, 02 సెక్షన్ పరిధిలోని 33/11కె.వి. సబ్బవరం అంతకాపల్లి సబ్ స్టేషన్లలో పిఎంఐ కారణంగా 33కెవి సబ్బవరం ఫీడర్ ఎలిసి ఇవ్వడం జరగుతుంది. కావున ఈనెల 19వ తేదీ శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని కశింకోట డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. సబ్బవరం, అంతకపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు సబ్బవరం, తవ్వవని పాలెం, అమృతాపురం, గొల్లలపాలెం, పైడివాడ, ఆసకపల్లి, ఇరువాడ, గొట్టివాడ, అరిపాక, అంతకపల్లి, గుల్లేపల్లి, మొగలిపురం, మల్లునాయుడుపాలెం, అయ్యన్నపాలెం, బాగారమ్మపాలెం, నాయనమ్మ పాలెం, ఎల్లప్పి, వంగలి, గాలిభీమవరం, అద్దూరు పంచాయతీ పరిధిలోని వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుంది. కావున ఆయా గ్రామాల ఏపిఈపిడిసిఎల్ విద్యుత్ వినియోగదారులు అందరూ సహకరించవలసిందిగా కోరారు.

తాడి, పెద్దముసిడివాడల సమస్య పరిష్కారానికి చర్యలు : కలెక్టర్ విజయకృష్ణన్

విశాలాంధ్ర బ్యూరో-అనకాపల్లి : పరవాడ మండలం ఫార్మసిటీలో గల తాడి గ్రామం సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పెందుర్తి నియోజకవర్గం పరవాడ మండలంలో ప్రధాన సమస్యలైనా తాడి తరలింపు,పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూ సమస్యపై గురువారం పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన పెదముసిడివాడ ల్యాండ్ పూలింగ్ భూబాధితులు, తాడి నాయకులతో సమావేశం నిర్వహించారు. తాడి గ్రామం, పెదముసిడివాడ నిర్వాసితుల సమస్యల పరిష్కారం గూర్చి గతంలో తీసుకున్న చర్యలను శాసనసభ్యులు పంచకర్ల రమేష్‌బాబు, అధికారులు జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు మాట్లాడుతూ. 20 ఏళ్లుగా తమ గ్రామం తరలించాలంటూ తాడి ప్రజల చేస్తున్న పోరాటం తనకు తెలుసునని, కూటమి ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎయిర్ పోర్ట్‌లో నిర్వహించిన సమావేశంలో తాడి తరలింపు పై నివేదిక తయారు చేయాలని ఆదేశాలు ఇచ్చారని తెలిపారు. తాను కూడా 2024 ఎన్నికల్లో గెలిచిన వెంటనే తాడి గ్రామాన్ని తరలిస్తానని హామీ ఇచ్చానని, ఇప్పటికే అసెంబ్లీలో ఈ విషయంపై మాట్లాడనని తెలిపారు. అయితే అనుకున్న సమయంలో తాడి తరలింపు జరగకపోయినా ఇప్పటికైనా గ్రామ తరలింపు విషయంలో స్పీడు పెంచాలని కలెక్టర్ ని కోరారు. నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ నేరుగా సమావేశం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని నిర్వాసితులు ఆనందం వ్యక్తం చేశారు. తమ సమస్యను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి న్యాయం చేయాలని కోరారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో గ్రామ తరలింపు పై జరిగిన సర్వేలో తేల్చిన లబ్ధిదారుల జాబితాను ప్రస్తుత పరిస్థితిలకు అనుగుణంగా నివేదికలు తయారు చేయాలని, అదేవిధంగా ఈ 20 ఏళ్లలో లబ్ధిదారులు కూడా పెరిగారని, తాడి తరలింపుకు కేటాయించిన స్థలానికి సంబంధించి కూడా నివేదిక తయారు తయారుచేసి ప్రభుత్వ ఆమోదానికి పంపాలని, దీనిపై మరల పూర్తి సర్వే చేసి అతి తొందరలో గ్రామ తరలింపు జరిగే విధంగా కృషి చేస్తారన్నారు. అదేవిధంగా పెద్దముసిడివాడ ల్యాండ్ పూలింగ్ రైతులతో జరిపిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి తొందరలో పెద్దముసిడివాడ ల్యాండ్ పూలింగ్ లబ్ధిదారుల విషయంలో నిజమైన హక్కుదారులకు త్వరగా న్యాయం జరిగేటట్టు కృషి చేస్తానని, ఆక్రమణదారుల విషయంలో విజిలెన్స్ ఎంక్వయిరీ నడుస్తున్నందున ఎంక్వయిరీ రిపోర్ట్ అనంతరం సమస్య పరిష్కారంకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఐఐసి హెచ్ డి సి అనిత, అనకాపల్లి ఆర్డీవో షేక్ అయేషా, పరవాడ మండలం ఎమ్మార్వో అంబేద్కర్ , మండల పార్టీ అధ్యక్షులు,బొద్దపు శ్రీనివాస్, తాడి మాజీ సర్పంచ్ బొడ్డేపల్లిఅప్పారావు, గనిరెడ్డి కనకరాజు, గొల్లవిల్లి అచ్చిబాబు, తదితరులు పెదముసిడి వాడ పంచాయతీ నుండి బలిరెడ్డి అప్పారావు. కరణంనర్సింగరావు, అర్శి అప్పారావు. బొండ అచ్చిబాబు. రావడా నాయుడు. శివశంకర్. కనకనాగేశ్వరావు మరియు రైతులు పాల్గొన్నారు.

బాణసంచా పేలుడు ఘటనలో మరో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-కోటవురట్ల : కైలాసపట్నం గ్రామ శివారు లో ఉన్న బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో తీవ్రంగా గాయపడిన జల్లూరు నాగరాజు చికిత్స పొందుతూ గురువారం ఉదయం కేజీహెచ్ లో మృతి చెందాడు. దీంతో మృతుల సంఖ్య 9 కి చేరింది. నాగరాజుకు భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. వివరాలు ప్రకారం రాట్నాలపాలెం గ్రామానికి చెందిన మృతుడు జల్లూరి నాగరాజు కైలాసపట్నం గ్రామ శివారు లో ఉన్న బాణసంచా తయారీ కేంద్రంలో కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ప్రతిరోజు వలె ఆదివారం కూడా నాగరాజు బాణసంచా తయారీ కేంద్రంలో పనికి వెళ్ళాడు. పని చేస్తుండగా ఒకసారిగా మంటలు చెలరేగి మంటల్లో నాగరాజు శరీరం 90% కాలిపోయింది. ఈ ప్రమాదంలో ఇప్పటికే 8 మంది మరణించడం తెలిసినదే. మరో 8 మంది తీవ్రంగా గాయపడటంతో వారిలో నలుగురు కేజీహెచ్ లో వైద్య సేవలు పొందుతున్నారు.నాగరాజు కూడా వైద్య సేవలు పొందుతూ గురువారం ఉదయం మృతి చెందారు. నాగరాజు మృతి చెందడంతో కుటుంబం వీధిన పడింది. నాగరాజు మృత దేహానికి గురువారం సాయంత్రం రాట్నాలపాలెంలో కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు.

వర్షాలకు నేలకొరిగిన కరెంటు స్తంభం

విశాలాంధ్ర-మాడుగుల : మండల కేంద్రంలోని రాజువీధిలో జవ్వాదిగడ్డ వద్ద నిత్యం రద్దీగా ఉండే ప్రాంతంలో ఇటీవల వర్షాల కారణంగా కరెంటు స్తంభం అకస్మాత్తుగా నేలకొరిగింది. స్థానికులు ఈ విషయమై అధికారులకు సమాచారం ఇవ్వడంతో కరెంటు నిలుపుదల చేశారు ఘటనా స్థలం వద్ద ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది గత కొద్ది కాలంగా స్తంభం మరమ్మ త్తులకు గురి కావడంతో పలుమార్లు స్థానికులు అధికారులు దృష్టికి స్థానికులు తీసుకువచ్చారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పడిపోయిన స్థానంలో కొత్త స్తంభాన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ఈ విషయమే ఏఇ రాంబాబును వివరణ కోరగా గతంలో స్తంభానికి సిమెంట్‌తో కాంక్రీట్ దిమ్మ వేసామన్నారు పూర్తిస్థాయిలో మారమ్మత్తులు నిర్వహించి కరెంటు అందిస్తామని తెలిపారు.

రహదారుల గోతులపై వైస్ ఎంపీపీ వినూత్న నిరసన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలో గురువారం వడ్డాది జంక్షన్లో రోడ్లు గుంతలు పడిపోవడంతో రోడ్లు మరమ్మతులు చేసి కొత్త రోడ్లు వేయాలని వడ్డాది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు దొండ నారాయణమూర్తి ఆధ్వర్యంలో ధర్నా చేసి వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు వడ్డాది భీమునిపట్నం రోడ్డు ఈ రోడ్డుపై సుమారు 60 గ్రామాల నుంచి ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారని విశాఖపట్నం నర్సీపట్నం పాడేరు ఈ రోడ్డుపైనే ప్రధాన రహదారిగా ప్రజలు వాహనదారులు ప్రయాణం సాగిస్తున్నారని కూటమి ప్రభుత్వం ఏర్పడి దాదాపు 11 నెలలు కావస్తుందని ఇప్పటికీ కూడా రోడ్లు బాగు చేయలేదని రగదారులు చాలా అధ్వానంగా ఉన్నాయని ఈ రోడ్లపై రాకపోకలు సాగించినందుకు ప్రయాణికులు చాలా ఇబ్బంది గురవుతున్నారని ప్రమాదాలు కూడా చోటుచేసుకుంటున్నయని ఇన్ని జరుగుతున్న సరే రోడ్లు బాగు చేయడంలో ప్రభుత్వం పూర్తి విఫలమైందని ప్రభుత్వ మొద్దునిద్ర వీడాలని ఈ రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్న ప్రభుత్వం నిమ్మకి నీరు ఎత్తినట్టు వ్యవహ వివరించడం దుర్మార్గమని ఈ ఈ రోడ్లపై గోతులు కాదు నూతులు మారాయని వర్షం పడితే ఈ రోడ్లు చెరువులు నదులు తలపిస్తున్నాయని రోడ్లు ప్రజలు ప్రయాణికులు ఇబ్బంది దృష్టియా వడ్డాది వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఈ ధర్నా చేపట్టిందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రజల పక్షాన ప్రజల గొంతుకు గా ఉంటుందని తక్షణమే రోడ్లు పై గుంతలు పూడ్చి కొత్త రోడ్లు వెయ్యాలని లేనిపక్షంలో ప్రజలు పక్షాన పోరాడుతామని తక్షణమే రోడ్లు మరమ్మ చేయకపోతే విడతల వారిగా ఆందోళన చేపడుతామని అలాగే వడ్డాది విజయరామరాజుపేట వంతెన లు నిర్మించాలని గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో వడ్డాది వంతెన కూలిపోయిన మూడు నెలల్లో కోటి పది లక్షలతో డైవర్షన్ వంతెన నిర్మించమని. వడ్డాది జంక్షన్ లో వర్షం పడితే డ్రైనేజీ వ్యవస్థ లేక నీరు నిలిచిపోతే 90 లక్షలతో రోడ్డు ఎత్తి చేసి జంక్షన్ ఇరువైపులా డ్రైనేజీ వ్యవస్థ నిర్మించి నిర్మించి 40 సంవత్సరాల డ్రైనేజీ సమస్యను పరిష్కరించామని దొండ నారాయణ మూర్తి తెలిపారు అనంతరం రోడ్డుపై వలవేసి చాపలు పట్టారు ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దొండా లలితా నారాయణమూర్తి మాజీ డిసిసిబి డైరెక్టర్ కోవెల జనార్దన్ రావు ఎంపీటీసీ సభ్యుడు కోరుకొండ రమణ వార్డు సభ్యులు గుమ్మిడి ప్రసాద్ అడప వరహాలు బాబు భూపాసన మురళి స్కూల్ కమిటీ చైర్మన్ తురాయి మనోహర్ నాయకులు. చింతల శంకర్రావు. అధత్రావు రాజా. సుంకర నాగేష్ రావు. బొబ్బరి నానాజీ ప్రగతి శ్రీనివాసరావు కళాసి సంఘం సభ్యులు వర్తక సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నాటు సారా, నల్లబెల్లం ధ్వంసం చేసిన ఎక్సైజ్ అధికారులు

విశాలాంధ్ర-చోడవరం : చోడవరం సర్కిల్ ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో గత ఆరు నెలలుగా వివిధ కేసుల్లో పట్టుకున్న నాటు సారా, మద్యం సీసాలు, నల్లబెల్లాన్ని ధ్వంసం చేసిన అధికారులు గురువారం కార్యలయం ఆవరణలో ధ్వంసం చేశారు. విశాఖపట్నం డిప్యూటీ కమిషనర్ ఆదేశాల మేరకు అనకాపల్లి అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ టీ.రాజశేఖర్ ఆధ్వర్యంలో చోడవరం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ కె.వి. పాపునాయుడు, కొందరు మధ్యవర్తుల సమక్షంలో 3329 కేజీల నల్ల బెల్లం, 85.89 లీటర్ల నాటు సారా, 305 (180 ఎం. ఎల్. పరిమాణం) మద్యం బాటిల్స్, 7 బీర్ బాటిల్స్ (650 ఎం.ఎల్. పరిమాణం) ను ధ్వంసం చేసినట్లు కార్యలయ వర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ కె. హనుమంతు, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఏ.ఎల్.పురం బీసీ కాలనీలో డ్రైనేజీ, రహదారి పనులు

విశాలాంధ్ర-గొలుగొండ : ఏఎల్ పురం మేజర్ పంచాయతీ గ్రామం బీసీ కాలనీలో మూడు లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని సర్పంచ్ లోచల సుజాత, తెలిపారు. సర్పంచ్ లోచల సుజాత మాట్లాడుతూ బీసీ కాలనీలో రహదారి డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పంచాయతీ నిధులతో డ్రైనేజీ రోడ్డును నిర్మించడం జరుగుతుందని తెలిపారు. అలాగే పంచాయతీ నిధులతో అత్యవసర పనులలు మాత్రమ మాత్రమే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ, ఈ ఓ ఆర్ డి కె శ్రీనివాస్, వార్డ్ మెంబర్ అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ కూలీల బకాయిలు వేంటనే చెల్లించాలి

విశాలాంధ్ర-దేవరాపల్లి : దేవరాపల్లి మండలం వాకపల్లి పంచాయితీలో ఉపాధి హామీ కూలీలు పెండింగ్‌లో ఉన్న బిల్లులు చెల్లించాలని చేతులెత్తి దండం పెడుతూ మన దేశం ప్రధాని నరేంద్ర మోడీ, అంధ్రప్రదేశ్ డిప్యూటి సిఎమ్ పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పవన్ కల్యాణ్‌కు పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించాలని, పెద్దఎత్తున నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న మద్దతూ తెలిపారు. జిల్లావ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న 55కోట్లు ఉపాధి హామీ భకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. 13 వారాలు నుండి బకాయిలు చెల్లింపులు చేయకపోతే కూలీలు ఎలా బ్రతకలన్నారు.సకాలంలో బకాయిలు చెల్లింపులు చేయాలని సంభందించిన శాఖ పై కూలీలు కేసులు పెట్టుకొనే అవకాశం చట్టంలో ఉందని అటువంటి అప్పుడు కూలీలు ఎందుకు ప్రభుత్వం పై కేసులు పెట్ట కూడదో సమాదానం చెప్పాలని ప్రశ్నించారు. ఆ పరిస్తితి రాక ముందే తక్షణమే బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు,ఈ సంవత్సరం కొత్త పనులకు గాను రూ.7 పెంచి ఉపాధి కూలీలు పండగ చేసుకోమంటు ప్రభుత్వ ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు,మండు టెండలో పని చేస్తున్న కూలీలకు కనీసం టెంట్ సౌకర్యం కూడా కల్పించలేని నిస్సహాయిత స్థితిలో ప్రభుత్వ ఉందని,గతంలో తట్టా గునపాపం పార మంచి నీళ్ళు ట్రావిలింగ్ సమ్మర్ ఎలవెన్సులు ఇచ్చే వారని అవి పూర్తిగా కట్ చేసి 7 రూపాయలు పెంచి నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఉపాధి హమి శాఖకు పవన్ కల్యాణ్ వంటి వ్యక్తులు మంత్రులు గా ఉండి కూలీలు కష్టాన్ని అర్థం చేసుకోక పోవడం విచార కరమని, ఉపాధి హామీకి లక్ష కోట్లు ఉన్న బడ్జెట్ ను నరేంద్ర మోడీ ప్రభుత్వం దశలవారీగా 62 వేలు కోట్లు కు తగ్గించుకుంటూ వచ్చిందన్నారు. నిత్యవసర ధరలు విపరీతంగా పెరిగి పోవడం కూలీలకు ఇచ్చే 307 రూపాయలు కూలీ దేనికి సరిపోదన్నారు,13 వారాలు నుండి బకాయిలు నేటికీ చెల్లించక పోవడం వలన కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. మేటిరియల్ చార్జీలు వీపరీతంగా పెంచెసి కూలీలు పోట్ట గోడుతున్నారని అగ్రహం వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఉపాధి కూలీలు కష్టం పైనే రాష్ట్రం అభివృద్ధి ఉందన్నారు కూలీలు పనులు చేస్తే కేంద్రం నుండి వచ్చే మేటిరియల్ చార్జిలతో సి సి రోడ్లు, పంచాయతీ భవనాలు, స్కూల్ ప్రహరీ గోడలు పసువులు సెడ్డులు, వంటి అనేక అభివృద్ధి పనులు చేస్తున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ కూలీల బకాయిలు చెల్లించాలని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అదికసంఖ్యలో ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

బాణసంచా పేలుడు ఘటనల్లో గాయపడిన క్షతగాత్రులకు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-కోటవురట్ల: కైలాసపట్నంలో బాణసంచా కేంద్రంలో జరిగిన దుర్ఘటనలో గాయపడిన వారికి నర్సీపట్నం ఆర్ డి ఓ, వి.వి రమణ చెక్కులు అందజేశారు. ఈ మేరకు ఆయన తెదేపా నాయకులు జానకి శ్రీనివాసరావు, లాలం కాసినాయుడు, జనార్ధన్ తో కలిసి కైలాసపట్నం గ్రామానికి చెందిన క్షతగాత్రుడు సంగరాతి. శ్రీను ఇంటికి వెళ్లి ప్రభుత్వం మంజూరు చేసిన లక్ష రూపాయల నష్టపరిహారపు చెక్కును అందజేశారు. ఆయన యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన ఘటన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగం నాయుడు, సుంకర బాబ్జి, సూర్య ప్రకాష్, దాలినాయుడు, భీముని మాణిక్యాలరావు, పురం నరసింహారావు, పేరుల శ్రీను, మేకల గోవిందు తదితరులు పాల్గొన్నారు.

రాజ్ కమల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలు

విశాలాంధ్ర-యలమంచిలి : రాజ్‌కమల్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో గురువారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల యలమంచిలి గర్ల్స్ హై స్కూల్ లో గణితం ప్రతిభాపరీక్ష నిర్వహించారు. రాజ్ కమల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎర్రమిల్లి జయరాం, జయ ప్రకాష్, ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు ఎర్రమిల్లి జయరాం మాట్లాడుతూ తమ రాజ్‌కమల్ ఫౌండేషన్ ద్వారా ప్రతిగన్ గవర్నమెంట్ పాఠశాలల్లో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్.కు వెళ్ళే విద్యార్థులకు ఉచితంగా మెటీరియల్స్, ఫీజులు అందించడం జరుగుతుందని అన్నారు. తమ సేవలను ఉపయోగించుకొని పరీక్షలలో విజేతలుగా నిలవటం అభినందనీయమని తెలిపారు. అదే విధంగా పలు పాఠశాలల్లో ఉచిత వైద్యశిబిరాలను ఏర్పాటు చేయడం పేద ఆడ పిల్లలకు పోస్టాఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పేరున ఎకౌంటు ఓపెన్ చేసి ప్రతి నెల వారు పేరు మీద కొంత నగదు తమ సంస్థ ద్వారా చేయడం జరుగుతుందన్నారు. ఈ ప్రతిభా పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రములతో పాటు బుక్స్, మనీ ప్రైస్ ఆకర్షణీయమైన బహుమతులను అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. హిమ బిందు, పి.రజిని, కుమారి, వింగ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం ఆనంద్, సెక్రెటరీ ఎం జయప్రకాష్, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రతిభా పరీక్షల విజేతలకు ప్రశంసా పత్రాలు

విశాలాంధ్ర-నక్కపల్లి: మండలంలో పెదబోదుగల్లం హైస్కూల్‌లో గురువారం రాజ్ కమల్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు జయరాం ఎర్రమిల్లి ,వింగ్స్ వ్యవస్థాపకులు ఎమ్.ఆనంద్‌ల ఆధ్వర్యంలో గురువారం గణితం ప్రతిభాపరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థుల కు ప్రశంసా పత్రములు, నగదు ప్రోత్సాహకం, జనరల్ నాలెడ్జ్ పుస్తకాలను ప్రధానోపాధ్యాయుడు చోడిశెట్టి సత్యనారాయణ, వ్యవస్థాపకులు జయరాం ఎర్రమిల్లి, జయప్రకాష్‌ల చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వ్యవస్థాపకులు జయరాం మాట్లాడుతూ తమ సంస్థ ద్వారా నియోజకవర్గ స్థాయిలో గత కొంతకాలంగా పలు పాఠశాలల్లో విద్యార్థులకు వైద్యశిబిరాలను నిర్వహించామన్నారు. ఇటీవల కాలంలో ఎన్.ఎమ్.ఎమ్.ఎస్ పరీక్షలకు హాజరయిన పలు పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా ఒక్కొక్కరికి ఐదువందల రూపాయలు విలువచేసే స్టడీ మెటీరియల్ అందించడం జరిగిందన్నారు. దీనితోపాటు విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మక ను వెలికి తీయాలనే ఉద్దేశ్యంతో గణితంలో టాలెంట్ టెస్ట్ నిర్వహించి గురువారం విజేతలకు బహుమతులను, ప్రశంసాపత్రాలను అందించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ఫీజులు అందించడం జరుగు తుందన్నారు. రాజ్‌కమల్, వింగ్స్ ఫౌండేషన్ ఆధ్వ ర్యంలో ఇటువంటి సేవాకార్యక్రమాలు నిర్వ హించడం అభినందనీయమని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సీ.హెచ్.సత్యనారాయణ, ఉపాధ్యాయులు ఎన్.వి.ఎస్. ఆచార్యులు, ఎస్.ఫాల్గుణ రావు, కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు అభినందించారు.

నాణ్యతతో ఈఎస్ఐ హాస్పటల్ పనులు వేగవంతం చేయాలి

విశాలాంధ్ర-అచ్యుతాపురం : నాణ్యతతో ఈఎస్ఐ హాస్పటల్ పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. గురువారం ఎమ్మెల్యే స్థానిక సెజ్‌లో పూడిమడక వెళ్లే రహదారి నిర్మిస్తున్న ఈఎస్ఐ హాస్పిటల్ మ్యాప్, పనులను పరిశీలించి సకాలంలో పూర్తి చేయాలన్నారు. అనంతరం ఏపీఐఐసీ కార్యాలయం పరిశీలించి, అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాట్సప్ ద్వారా ప్రభుత్వ సేవలు : ఎంపీడీవో

విశాలాంధ్ర-యస్.రాయవరం : వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను ఉపయోగించు కోవాలని ఎంపీడీవో సత్యనారాయణ కోరారు. మండలంలోని ప్రభుత్వం ప్రవేశపెట్టిన వాట్సాప్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. అందులో భాగంగా ధర్మవరం గ్రామంలో సర్వేను ఎంపీడీవో పరిశీలించి ప్రజలకు సెల్ ఫోన్ ద్వారా వాట్సాప్ ఉంటే ప్రభుత్వ శాఖల నుంచి సులభంగా సేవలు పొందవచ్చు అని అన్నారు, కుల, ఆదాయం రెవెన్యూ సేవలు వంటి ఎంతో ఉపయోగపడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజు,విఆర్ఎ లోవరాజు తదితరులు పాల్గొన్నారు.

సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తిదారుల సంస్థ అవగాహన సదస్సు

విశాలాంధ్ర-చీడికాడ : మండలంలోని కెండివరం గ్రామంలో మండలంలో ఉన్న అన్ని గ్రామాల పాడి రైతులకు సంఘమిత్ర పశుగ్రాస రైతు ఉత్పత్తి దారుల సంస్థ గురించి మాడుగుల పశువైద్య శాల సహాయ సంచాలకులు వి చిట్టినాయుడు ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్రమనికి సంఘమిత్ర ఫార్మర్ ప్రొడ్యూసర్స్ అండ్ గ్రోవర్స్ కోఆపరేటివ్ సొసైటీ ప్రెసిడెంట్ చిట్టెమ్మ వైస్ ప్రెసిడెంట్ అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా చిట్టినాయుడు మాట్లాడుతూ మండలంలోని 45 మంది రైతుల ను మెంబర్లుగా నమోదు కావలసినదిగా కోరారు. ఈఎఫ్‌పిఓలో మెంబర్లుగా చేరడం వలన పాడి రైతుల కి కలిగే ఉపయోగాలను గూర్చి వివరించారు సభ్యులుగా చేరాలంటే ఐదు వందలు రూపాయలు నుండి రెండువేల రూపాయలు వరకు షేర్ ధనం చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమం పూర్తయ్యేసరికి 13 మంది పాడి రైతులు మెంబర్లు గా నమోదయ్యారన్నారు ఆశక్తి గల పాడి రైతులు మెంబర్లుగా నమోదు అవ్వడానికి సంబంధిత సచివాలయంలోని పశుసంవర్ధక శాఖ సహాయకుల ను సంప్రదించలని కోరారు. సభ్యులుగా చేరడానికి ఆధారకార్డు 3పాస్ పోర్ట్ ఫోటోలు బ్యాంక్‌అకౌంట్ వన్ బి లాండ్ నామినీ అకౌంట్ జొరక్స్ లను తుసుకురావాలన్నారు ఈకార్యక్రమంలో పశు వైద్యులు ఏసిహెచ్ గణేష్ రెడ్డి జి గాయత్రీదేవి కే రాఘవమ్మ తదితరులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-సబ్బవరం : అగ్ని మాపక వారోత్సవాలులో భాగంగా మండలంలో గల స్థానిక ప్రభుత్వ సాంఘిక సంక్షేమ ప్రత్యేక బాలికల వసతి గృహము వద్ద గురువారం పాఠశాల విద్యార్థినులకు స్థానిక అగ్నిమాపక అధికారి జీ.వి సత్యరాజు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు అగ్ని ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు. ఫాంప్లెట్లు పంచి, అగ్ని ప్రమాద, నివారణ, నియంత్రణ చర్యల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వసతి గృహము సంక్షేమ అధికారిని శ్రీమతి బషీర్ మున్నీ , అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

భూ రికార్డులు తారుమారు..!

న్యాయం చేయాలని సెల్ టవర్ ఎక్కి రైతు నిరసన

విశాలాంధ్ర-అచ్యుతాపురం : భూ రికార్డులు తారుమారు చేసి ఇల్లు , భూములను వేరే వారి పేరు మీద రికార్డులు మార్పు చేశారని, అధికారుల చుట్టూ తిరిగిన పట్టించుకోలేదని ఆరోపిస్తూ తనకు న్యాయం చేయాలని సెల్ టవర్ ఎక్కి గొర్లి ధర్మవరం పంచాయతీ, లంక ధర్మవరం గ్రామానికి చెందిన లంక హరినాథ్ శంకర్ నిరసన తెలిపాడు. భూ రికార్డులు తారుమారు చేసిన అధికారులపై చర్యలు తీసుకొనిప తనకు న్యాయం చేయాలన్నారు. అధికారులు న్యాయం చేస్తామని చెప్పడంతో రైతు సెల్ టవర్ దిగాడు. ఈ సందర్భంగా అచ్యుతాపురం సిపిఎం కన్వీనర్ ఆర్ రాము మాట్లాడుతూ కొంతకాలంగా తహసిల్దార్, ఆర్డిఓ కార్యాలయం, సీఎం చంద్రబాబు చుట్టూ తిరిగినా భూ సమస్య పరిష్కారం కాలేదన్నారు. మండలంలో అనే స్ట్ రకాల భూ సమస్యలు పెండింగులో ఉన్నా అధికారులు భూ సమస్యలు పరిష్కరించడంలో అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు . ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పుప్పాల అప్పలరాజు

విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పుప్పాల అప్పలరాజును ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు ఉత్తర్వులు అందాయి. ఈయన మోదకొండమ్మ ఆలయ చైర్మన్‌గా ఉన్నారు. మండల టిడిపి అధ్యక్షులుగా, మండల పరిషత్ అధ్యక్షులుగా తన సతీమణి పుప్పాల సరోజిని జడ్పిటిసిగా, గోవాడ సుగర్స్ సిడిసి చైర్మన్‌గా ఎన్నో పదవులు చేపట్టారు. పుప్పాలకు మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

డాక్యుమెంట్ పోయినది

దొడ్డి అన్నపూర్ణ w/o. సురేష్, డోర్ నెంబర్ 8-14-4 మళ్ల వీధి, అనకాపల్లి. 15.3.2025న బస్సులో అనకాపల్లి నుంచి విశాఖపట్నం వెళ్ళగా డాక్యుమెంట్ నెంబర్ 4939/2020 ఎక్కడో పడిపోయింది. ఈ డాక్యుమెంట్ ఎవరికైనా దొరికితే ఈక్రింది ఫోన్ నెంబర్ **8985080756, 8008452204** లనం సంప్రదించి అందచేస్తారని మనవి.

రేఖా నెంబర్ 20/2025, తేది. 15.04.2025.

మండల ప్రజా పరిషత్ యస్.రాయవరం వారపు సంత పాట ప్రకటన

అనకాపల్లి జిల్లా, ఎస్.రాయవరం మండలం, యస్.రాయవరం గ్రామమునకు చెందిన యస్.రాయవరం మండల ప్రజా పరిషత్ ఆదీనములో గల ప్రతి సోమవారము జరుగు వారపు సంత యందు 2025-2026 సంవత్సరమునకు ఆశీలు వసూలు హక్కు కల్పించుటకు తే. 19-04-2025ది ఉదయం/మధ్యాహ్నం 3.00 గంటలకు యస్.రాయవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయములో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారిచే కాని లేక వారి అనుమతి పొందిన వారికి కాని బహిరంగ వేలం నిర్వహించబడును.

సదరు వేలంపాటలో పాల్గొనదలచినవారు వేలం సమయమునకు నియమిత అధికారికి ఈ దిగువ పత్రములు అందజేయవలెను.

1. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల ప్రజా పరిషత్, యస్.రాయవరం వారి పేరున నేషనలైజ్డ్ బ్యాంకులపై పొందిన రూ. 10,000/- (పదివేలు రూపాయలు మాత్రమే) విలువ గల బ్యాంకు డ్రాఫ్ట్ మాత్రమే దరావత్తు నిమిత్తము చెల్లించవలెను.

2. తహశీల్దారు అధికారి హోదాకు తక్కువ గాని అధికారి నుండి పొందిన రూ.1,00,000/- (అక్షరములా ఒక లక్ష రూపాయలు మాత్రమే) విలువ తక్కువ కాకుండా పొందిన మోతుబారి సర్టిఫికెట్టు (సాల్వెన్సీ) ఒరిజినల్ దాఖలు చేయవలెను.

3. సదరు వేలంపాటను ఏ కారణము చేత అయిననూ రద్దుచేసే అధికారము సంతకముదారునకు కలదు. వేలం మరియు షరతులు వగైరా వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

4. వేలంపాటలో పాల్గొనుటకు పైన తెలిపిన అంశములు అందజేసి వారికి మాత్రమే వేలంపాట నిర్వహించు ప్రదేశములోనికి ప్రవేశము కల్పించబడును.

స్థలము : యస్.రాయవరం
15.04.2025

మండల పరిషత్ అభివృద్ధి అధికారి,
మండల ప్రజా పరిషత్, యస్.రాయవరం

ప్రభుత్వ శాఖల విధుల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర -సబ్బవరం : మండలంలోని ఎంఈఓ- 2 ఎం జె రవీంద్రబాబు ఎంపిక చేయబడిన 5 ప్రాథమిక పాఠశాలల ను గురువారం సందర్శించి ఐదుగురు బాలికలను ఐదుగురు బాలురను ఎంపిక చేసి ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ టీ లతో కలసి స్థానిక ఎంఈఓ- 2 ఎం జె రవీంద్రబాబు ఆధ్వర్యంలో స్థానిక శాఖ గ్రంధాలయం, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఫైర్ స్టేషన్లను సందర్శించి ఆయా శాఖల పనితీరులను విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. దీనిపై విద్యార్థులు మరింత విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈఓ సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్బవరం సీఐ పిన్నింటి రమణ, లైబ్రేరియన్ శిరీష, ఫైర్ స్టేషన్ అధికారి జివి సత్యరాజు, వైద్యాధికారి ఎం. సత్యదీపిక, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యార్థులకు అగ్నిప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-వి. మాడుగుల : మాడుగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం అగ్నిమాపక అధికారి వీ.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఫైర్ సిబ్బంది అగ్నిప్రమాదాలు సంభవిస్తాయి, అవి సంభవించి నప్పుడు ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. అనంతరం విద్యార్థులకు డెమో చేసి చూపించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ రామారావు, ఎస్కె.మదీన, వరహాలు పాల్గొన్నారు.

వైభవంగా కనక మహాలక్ష్మి అమ్మవారి పండుగ

విశాలాంధ్ర-యస్.రాయవరం : మండలంలో కర్రివానిపాలెం గ్రామంలో శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి పండుగ వైభవంగా జరిగింది. గురువారం ఉదయం నుంచి భక్తులు అమ్మవారి దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. వచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ తీర్థప్రసాదాలు అందజేశారు .భారీ విద్యుత్ అలంకరణ బాణాసంచా ఏర్పాటు చేశారు .అదేవిధంగా మధ్యాహ్నం రాత్రి కూడా భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాలలో నివాసం ఉంటున్న గ్రామస్తుల సహకారంతో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. వివిధ సంస్కృతిక కార్యక్రమాలు కోలాటాలు జరిపించారు. పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు.

వీడియో ప్రదర్శనలతో చట్టాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-బుచ్చయ్యపేట : మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఫోక్సో కేసు మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు సైబర్ క్రైమ్ తో పాటు నేటి సమాజంలో జరుగుతున్న వివిధ రకాల కేసులు పోలీసు చట్టాలపై విద్యార్థులకు పోలీస్ డిపార్ట్మెంట్ వారు ప్రత్యేక వాహనంలో వీడియో ప్రదర్శన ద్వారా వడ్డాది దిబిడి రాజాం తురకలపూడి సీతయ్యపేట హైస్కూలలో విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కల్పించారు ఈకార్యక్రమంలో శక్తి టీమ్స్ పోలీసులు అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

పూడి ఆర్ & ఆర్ కాలనీలో ఇమిరీస్ ఆర్ ఓ ప్లాంట్

విశాలాంధ్ర-అచ్యుతాపురం : ఇమిరీస్ పరిశ్రమ సిఎస్ఆర్ నిధులతో పూడి ఆర్ & ఆర్ కాలనీలో ఆర్ఓ ప్లాంట్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార చేతులమీదుగా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్ఎల్ఏ మాట్లాడుతూ పూడి ఆర్ అండ్ ఆర్ కాలనీలో త్రాగు నీటి ఎద్దడి లేకుండా తాగునీరు కోసం ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడంతో పరిశ్రమ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇమిరీస్ ప్లాంట్ మేనేజర్ గోపాల రఘు కుమార్ నాలం, ఐ క్యూబ్ మేనేజర్ నాగేంద్రరావు, హెచ్ఆర్ మేనేజర్ త్రినాధరావు, టీఆర్ ఈఐ సంస్థ తన్వీర్ ఇనామ్ ధార్ సహకర్మతో, ఇమిరీస్ మేనేజ్మెంట్ టీం, పూడి ఆర్ అండ్ ఆర్ కాలనీ సర్పంచ్ లాలం వాణి వాసు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలుచేయాలి

అట్రాసిటీ కేసుల పురోగతిపై సమీక్షించిన కలెక్టర్ విజయ క్రిష్ణన్

విశాలాంధ్ర-అనకాపల్లి కలెక్టరేట్ : జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు చెయ్యాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తో కలిసి జిల్లా కలెక్టర్ నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో భాధితులకు సత్వర న్యాయం చేసేందుకు కేసుల ధర్యాప్తు పూర్తిచేసి నిర్దేశించిన సమయంలోపు చార్జిషీటు ధాఖలు చేయాలని ఆదేశించారు. ఈ సందర్బంగా అట్రాసిటీ కేసుల పురోగతిపై డివిజన్ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. దర్యాప్తులో పూర్తి ఆధారాలు సేకరించి సకాలంలో ఛార్జిషీటు ఫైల్ చేయాలన్నారు. రానున్న సమావేశం నాటికి నిర్దేశించిన సమయంలోపు ఛార్జిషీటు ధాఖలు చేయని ఏ ఒక్క కేసు పెండింగ్ లో ఉండ కూడదన్నారు, కమిటీ సభ్యులు పోలీస్ స్టేషన్ లకు వచ్చినప్పుడు వారితో గౌరవంగా మెలగాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని ఆర్డీవోలను ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి రాయితీ రుణాలు సత్వరమే అందించడం జరుగుతోందని, వారికి మంజూరైన యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి మూడు నెలలకు తప్పనిసరిగా ఒకసారి జిల్లా స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కమిటీ సమావేశం నిర్వహించాల న్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు విన్నవించిన సమస్యలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో 2025 జనవరి నెల నుంచి మార్చి నెల వరకు 25 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదయాయ్యని. ఇందులో 23 కేసులకు సంబంధించి రూ. 34.25 లక్షలు పరిహారం మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే మిగిలిన 3 కేసులకు సంబందించి పరిహారం మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని జిల్లాలో పకడ్బందీగా అమలు చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నమ్మన్నారు. నిర్థిత సమయంలో ఛార్జ్ షీట్లు వేసి బాధితులకు సత్వరమె న్యాయం జరిగేలా చూస్తామన్నారు. జిల్లా స్థాయి విజిలెన్స్ మరియు మానిటరింగ్ కమిటీ సభ్యులు సూచించిన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తెలిపారు ఈ సమావేశంలో డి ఆర్ ఓ వై సత్యన్నారాయణ రావు, అనకపల్లి, నర్సీపట్నం ఆర్డీఓలు షేక్ అయిషా, వి వి రమణ, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి కె రాజేశ్వరి, జిల్లా పంచాయతీ అధికారి శిరీషా రాణి, ఇతర జిల్లా అధికారులు, డీఎస్పీ లు, కమిటీ సభ్యులు ఆర్ మధు బాబు, గంగాధర్ మరియమ్మ, బి అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణతో దళితులకు మేలు

మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్

విశాలాంధ్ర-నక్కపల్లి : ఎస్సీ కులాల అభ్యున్నతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని నక్కపల్లి మండల టిడిపి అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ అన్నారు. ఈ మేరకు నక్కపల్లి మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వెంకటేష్ ఆధ్వర్యంలో దళిత నాయకులు సమావేశమై కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియచేసారు.ఈ సందర్భంగా మండల ఎస్సి సెల్ కన్వీనర్ ఏడిద సత్యనారాయణ, కాంద్రకోట రాజారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్కు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలియచేసారు. దళితులపట్ల సీఎం చంద్రబాబుకి ఉన్న చిత్తశుద్ధి మరోసారి రుజువైందని,ఎప్పుడు ఏ ఎన్నికలు వచ్చినా పార్టీ విజయానికి హెూం మంత్రి అనితమ్మ,మండల పార్టీ అధ్యక్షుడు కొప్పిశెట్టి వెంకటేష్ ఆధ్వర్యంలో దళితులు ఐక్యతతో కష్టపడి పనిచేసి రుణం తీర్చికుంటామన్నారు.ఈ సందర్బంగా కొప్పిశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) వర్గీకరణకు సంబంధించిన ముసాయిదా ఆర్డినెన్స్ను రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపినందుకు ఎస్సీ నాయకులతో కలిసి ఆయన హర్షం వ్యక్తం చేశారు.షెడ్యూల్డ్ కులాల్లోని 59 ఉపకులాల మధ్య సామాజిక అంతరాలు,వెనుకబాటుతనం ఆధారంగా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.ఇందుకు సంబంధించి గతంలో నియమించిన జస్టిస్ రాజీవ్ రంజన్ మిశ్రా ఏకసభ్య కమిషన్ నివేదిక,సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకుని, జాతీయ ఎస్సీ కమిషన్ సూచనల మేరకు ముసాయిదా ఆర్డినెన్స్ ను సిద్ధం చేసారని తెలిపారు.ఈ వర్గీకరణ ప్రకారం 59 ఉపకులాలను మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు. గ్రూప్-1లోని 12 ఉపకులాలకు 1 శాతం, గ్రూప్-2లోని 18 ఉపకులాలకు 6.5 శాతం, గ్రూప్-3లోని 29 ఉపకులాలకు 7.5 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయ నున్నట్లు ఆయన వివరించారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఫలాలు అన్ని ఉపకులాలకు సమానంగా అందేలా 200 పాయింట్ల రోస్టర్ విధానాన్ని అమలు చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. ఎస్సీ ఉపకులాల ఏకీకృత, సమానమైన పురోగతి కోసం ఎస్సీ వర్గీకరణ ద్వారా రాజ్యాంగ లక్ష్యాలను సాధించగలరని భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వై.లోవరాజు, పి.లోవరాజు, డి.లోవరాజు, పి.ఈశ్వరావు, ఆర్.నూకరాజు, వి.రాజేష్, టి.నాని, వి.బండేరావు, సిహెచ్జి రాజు, పి.సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కృతజ్ఞతలు తెలిపిన టి.డి.పి. నేతలు

విశాలాంధ్ర-చోడవరం : ఎస్సీ ఏ, బి, సి వర్గీకరణ పట్ల చోడవరం నియోజవర్గం తెలుగుదేశం శ్రేణులు అధికార కూటమి కూటమి ప్రభుత్వానికి కకృతజ్ఞతలు తెలుపుతూ గురువారం తీర్మానం చేశారు. ఈ మేరకు చోడవరం ఎమ్మెల్యే కాంప్ కార్యలయంలో నిర్వహిం చిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు యలక మల్లిబాబు మాట్లాడుతూ ఏ.పి.సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఎస్సీ వర్గీకరణ పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వల్ల గతం లో ఎస్సీ లో ఒక కులానికే లబ్ధి చేకూర్చే విధంగా ఉండేవని, ప్రస్తుతం ఏ,బి,సి వర్గీకరణ చేయడం వల్ల ఎస్సీల్లో ఎంతమంది అయితే జనాభా ఉన్నారో వాళ్లకి ఈ రిజర్వేషన్ పూర్తిగా అందుతుందని తెలియజేశారు. ఎస్సీ వర్గీకరణ వల్ల రాష్ట్రంలో ఉన్న ఎస్సీ సోదరులందరికీ మేలు జరుగుతుందని సి.ఎం. భావించి రిజర్వేషన్ తీసుకురావడం జరిగిందన్నారు. అనకాపల్లి జిల్లా తరఫున ఎస్సీ సంఘం నాయకులు, కార్యకర్తలు దేశ ప్రధాని నరేంద్ర మోడీ, ఏ.పి. సి.ఎం నారా చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలియజేశారు. గతంలో చంద్రబాబు నాయుడు ఏబిసిడి వర్గీకరణ చేసినప్పుడు ఎస్సీలో ఉన్న 59 కులాలకు సమాన అవకాశాలు కల్పించారుని, అప్పుడు సుమారు 24 వేల ఉద్యోగాలు మాదిగ ఉప కులాలు వారికి వచ్చాయని, దీనిపై కక్ష సాధింపుగా కొంతమంది స్వార్థపరులు కోర్టుకు వెళ్లి కొట్టి వేయించడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.డి.పి. రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు, గోవాడ సుగర్స్ మాజీ ఛైర్మన్ గూనూరు మల్లు నాయుడు మాట్లాడుతూ ఎస్సీలో 59కులాలు ఉన్నాయని వారందరికీ న్యాయం జరగాలని ఉద్దేశంతోనే ఈదేశ ప్రధాని మోది, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్కళ్యాణ్ నిర్ణయం తీసుకొని ఎస్సీలో ఉన్న అందరూ కులస్తులకు సమాన అవకాశాలు కల్పించారని అధికార ప్రభుత్వాన్ని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, రెల్లి హక్కుల పోరాట సమితి నాయకుడు వరప్రసాద్, ఎస్సీ సంఘ నాయకులు పలువురు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై కేబినెట్ ఆమోదానికి టిడిపి దళిత నాయకులమంతా కట్టుబడి ఉంటాం

విశాలాంధ్ర-పాయకరావుపేట : రాష్ట్రంలోని దళితల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మరోసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రుజువు చేశారని తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరీ అన్నారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకరులతో విలియం కేరి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరచిన విధి విధానాలకు అనుగుణంగా తమ పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దళితులకు సమ న్యాయం చేసే విధంగా, సముచిత నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయానికి రాష్ట్రంలోని దళితులంతా కట్టుబడి ఉంటామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో విడుదల చేసే డిఎస్సి నోటిఫికేషన్ ద్వారా దళితులందరికీ రిజర్వేషన్ ఫలాలు అందేవిదంగా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు గంపల చినరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభివృద్ధి, సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దళితులను ప్రయోజకులను చేసేందుకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలోని దళితులంతా ఐకమత్యంతో మెలగి ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఏడిద సురేష్ , పార్టీ సీనియర్ నాయకులు గంపల సుబ్బారావు, సలికే చిన వెంకటరమణ, బోడపాటి శ్రీను, ముంజులూరి దుర్గాప్రసాద్, ఇందుగపల్లి తాతబ్బాయి, సలికే గోవిందరావు, శీకోలు కొండబాబు, ఎమ్మిలి దుర్గ ప్రసాద్, బంగారి లక్ష్మణ్, కూంద్రపు రాజు, కుంచె ప్రసాద్, గంపల రాంబాబు, బొడ్డపాటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ

విశాలాంధ్ర-చోడవరం : ఏ.పి. ప్రభుత్వం ఆదేశాల మేరకు అనకాపల్లి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో గురువారం చోడవరం జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో దివ్యాంగులకు, ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉచిత ఉపకరణాల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మన్, అనకాపల్లి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా తాతయ్య బాబు మాట్లాడుతూ దివ్యాంగులు అంటే చాలా మందికి చిన్నచూపని, కానీ అన్నీ ఉన్నవారికంటే వారు ఏమాత్రం తీసిపోకుండా తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శిస్తున్నారన్నారు. దివ్యాంగులు వారి నైపుణ్యాలను, శక్తి సామర్థ్యాలను వినియోగించుకుని పురోగతి వైపు అడుగులు వేయాలన్నారు. సి.ఎం. చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ దివ్యాంగుల మెరుగైన జీవనానికి ఎంతో కీలకం అయిన విద్యా, ఉపాధి, ఆరోగ్యం, సంరక్షణ, సాంకేతిక రంగాల్లో వారికి అవకాశాలను అందించడంలో కూటమి ప్రభుత్వం అన్ని రకాలుగా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా 23 బ్రైలీ కిట్లు, 09 బ్యాటరీ సైకిళ్ళు , 46 సీపీ కుర్చీలు. 9 ట్రై సైకిల్లు, ఎనిమిది రోలటర్లు 46, రొల్లటర్లు 8 . టీ ఎల్ ఎం 13, మరో ట్రై సైకిల్స్ 12, వీల్ కుర్చీలు 73, హీరింగ్ పరికరాలు 69 కలిపి మొత్తంగా 262 మంది లబ్ధిదారులకు ఉపకరణాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర కార్పరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర, రాష్ట్ర వెలమ కార్పొరేషన్ ఛైర్మన్ పివిజి కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డి.అప్పారావు నాయుడు, ఎస్.ఎస్.సి. ఏపీసి జయ ప్రకాష్, ఐ. ఈ. కోఆర్డినేటర్ శకుంతల, తహసిల్దార్ రామారావు, ఎంపీడీఓ ఆంజనేయులు, రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డెడ నాగ గంగాధర్, ఎంఈఓ సింహాచలం, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐ.వెంకట రామిరెడ్డి, పాఠశాల కమిటీ ఛైర్మన్ సత్తిబాబు, ఎంపీటీసీ కొట్టాపు రూప, జిల్లా, మండల అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించండి

ఎంఈఓలు ఓ.సత్యనారాయణ, మూర్తి

విశాలాంధ్ర-గొలుగొండ : బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి బంగారు భవిష్యత్తు కు నాంది పలకాలని సర్పంచ్ నూకరత్నం మండల విద్యాశాఖ అధికారులు ఓ సత్యనారాయణ, మూర్తి, కోరారు. గురువారం మండలంలో కొంగ సింగి మండల పరిషత్ మోడల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపరాజు సాంబరాజు ఆధ్వర్యంలో గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యావంతులైన ఉపాధ్యాయులచే చక్కటి బోధన విద్యార్థులకు బోధించడం జరుగుతుందన్నారు. వేలాది రూపాయలు ఫీజులు చెల్లించి ప్రైవేట్ పాఠశాలలో చేర్పించి ఇబ్బందులను కొని తెచ్చుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్య అందుబాటులో ఉందని వారు అన్నారు ఈ అవకాశాన్ని బడి ఈడు పిల్లల తల్లిదండ్రులు పునరాలోచన చేసి పాఠశాలలో చేర్పించాలని కోరారు. ముందుగా గ్రామం పురవీధుల్లో బడి ఈడు పిల్లలను బడిపించండి బంగారు భవిష్యత్తుకు నాంది కండి అంటూ భారీ ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎలమంచిలి పరహాలు బాబు విద్యా కమిటీ ఛైర్మన్ తో పాటు సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు నాంది ప్రభుత్వ పాఠశాలలు

విశాలాంధ్ర-మునగపాక: మండల కేంద్రం మునగపాక గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు,మునగపాక జిల్లా పరిషత్ హై స్కూల్ ఛైర్మన్ ఆడారి సూర్యచంద్రరామారావు ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు,స్కూల్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు కలిసి పిల్లను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు.ముందుగా విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి ప్రవేశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టి,ప్రతిజ్ఞ చేయించారు.ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల వద్దకు వెళ్లి తమ పిల్లలను పాఠశాలలో చేర్చించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు.ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో తమ పిల్లలకు ఉత్తమ విద్యా బోధన అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు,స్కూల్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.